# దేవుని జ్ఞానము

## (The Wisdom of God)

## ఉపోద్ఘాతం

కొరింథీ సంఘంలో ఏమి జరుగుచుండెనో మరియు పౌలు వారి విభజన సమస్యకు ఏం చెప్పాడో తెలియజేయటానికి 1 మరియు 2 భాగాలు రూపొందింప బడ్డాయి. వాస్తవమేమిటంటే, రెండువేల సంవత్సరాల క్రితం జరిగిన సమస్యను మనం పట్టించుకోవాల్సిన అవసరం లేదు. అలాంటప్పుడు, మనం 1వ భాగంలోను 2వ భాగంలోను అభ్యాసాన్ని ఎందుకు చేసాము? ప్రతి యుగములో దేవుడ్ని వెదకువారికి ఆయన తన చిత్తాన్ని బయల్పరచు విధానాన్ని బట్టి మనం దీనిని చేసాము. కొరింథీయుల సమస్య దాని స్వంత సమయంలో మరియు దాని స్వంత స్థలంలో ప్రాముఖ్యమైనప్పటికినీ, మనం ఈ రోజు తెలుసుకోవాల్సిన వాటిని దేవుడు పొందు పర్చాడు గనుక అది మనకు ప్రాముఖ్యమైనది.

క్రైస్తవ వేదాంతాన్ని గూర్చి, క్రైస్తవ నైతికతను గూర్చి మరియు క్రైస్తవ సాధకాన్ని గూర్చి లేఖనాలు మనకు ఏం బోధిస్తున్నాయో వాటి పట్ల మనం ఆసక్తి కలిగియున్నాము. దేవుడు మొదటి శతాబ్దంలో "సరైన సమయము" నందు తన చిత్తాన్ని బయలు పరిచాడు. సంఘసభ్యులకు కొరింథీ పత్రికలు ఏం భావాన్నిస్తాయి అనే దానిని గూర్చిన మొదటి రెండు భాగాలలో మనం చేసిన అభ్యాసాలు, అవే లేఖనాలు మనకు ఏం భావాన్నిస్తాయో మనం నిశ్చయపరచుకొను దానిని నియంత్రిస్తాయి. అప్పుడు అవేమి భావాన్నిచ్చాయో మనకు తెలియకపోతే ఇప్పుడు అవేమి భావాన్నిస్తాయో మనం చెప్పలేము. దయచేసి 1వ భాగం, మూడవ పాఠంలోని ఉపోద్ఘాతాన్ని మరొక సారి చూడండి.

1వ కొరింథీ పత్రికలోని మొదటి ఆరు అధ్యాయాలు మనకేమి భావాన్నిస్తున్నాయి అనే దానిని గూర్చి పలు పాఠాలలో ఇది మొదటిది. క్రొత్త నిబంధన గ్రీకు భాషలో వ్రాయబడింది. "థియోస్" (Theos) అనేది దేవుడు అనే మాటకు గ్రీకు పదం. ఈ అధ్యయనము దేవుని గూర్చినది మరియు మానవాళిని గూర్చి ఆయన జ్ఞానమునకు సంబంధించినది. ఇది మనకు అపొస్తలుడైన పౌలు ద్వారా బయలుపరచబడెను, "మనుష్యజ్ఞానము నేర్పు మాటలతో గాక ఆత్మ సంబంధమైన సంగతులను ఆత్మ సంబంధమైన సంగతులతో సరిచూచుచు, ఆత్మ నేర్పు మాటలతో వీటిని గూర్చియే మేము బోధించుచున్నాము" (1 కొరింథీ. 2:13).

పౌలు వాటిని గురించి వివరించకుండ చెప్పిన సంగతులను అర్థం చేసుకొనుట కొరకు గత పాఠములో కొన్ని ప్రత్యేకభాగాలను పునఃపరిశీలన చేయవలసిన అవసరం ఉంది. అవి సిద్ధాంతములు. పద్దెనిమిది నెలలు వారికి బోధించాడు కాబట్టి గ్రహీతలు ఎరిగి అర్థం చేసుకోవాలని అతడెదురు చూచాడు.

## పాఠం

నమోదు చేయబడిన రెండు పత్రికల ఉపోద్ఘాతంలోను దేవుడు **తండ్రి**గా తెలియ జేయబడ్డాడు. ఈ లేఖనాలు క్రైస్తవులను సంబోధించి వ్రాయబడ్డాయి, అంటే తండ్రి యొక్క గుర్తింపు వారికి తెలియజేయబడింది. పౌలు దేవుని **చిత్తం** వలన పంపబడ్డాడు. సంఘము **దేవుని సంఘము**గా గుర్తించబడింది. పౌలు ప్రార్థనలు **దేవునికి చేయబడ్డాయి**. "మన ప్రభువైన యేసుక్రీస్తు అను తన కుమారుని సహవాసమునకు మిమ్మును పిలిచిన దేవుడు **నమ్మతగినవాడు**" (1 కొరింథీ. 1:9). 1వ మరియు 2వ కొరింథీ పత్రికలలో ఉన్న ప్రారంభపు మాటల్ని దయచేసి గమనించండి.

ఒకటో అధ్యాయంలోని చర్చ మనుష్య జ్ఞానానికి విరుద్ధమైన దేవుని **జ్ఞాన**మును గూర్చినది (1 కొరింథీ. 1:20-25). యేసుక్రీస్తు, దేవుని యొక్క **శక్తి**యు జ్ఞానమునై యున్నాడు (1 కొరింథీ. 1:24). వెఱ్ఱివారిని, బలహీనులను మరియు నీచులను **ఎన్నుకొనేది** దేవుడే, "ఏ శరీరియు దేవుని యెదుట అతిశయింపకుండునట్లు.. దేవుడు ఏర్పరచుకొనియున్నాడు" (1 కొరింథీ. 1:27-29). దేవుని మూలముగా సంఘసభ్యులు "క్రీస్తునందు"న్నారు (1 కొరింథీ. 1:30).

పౌలు దేవుని గూర్చిన **సాక్ష్యాన్ని** ప్రకటించాడు (1 కొరింథీ. 2:1). తన వర్తమానం యొక్క ఉద్దేశమేమిటంటే **"దేవుని శక్తి**ని ఆధారము" చేసుకున్న క్రైస్తవులలో విశ్వాసాన్ని కలుగచేయడమే (1 కొరింథీ. 2:5). ఆ వర్తమానం "దేవుని **జ్ఞానము మర్మమైయున్నట్టుగా"** బయల్పరచెను (1 కొరింథీ. 2:7). ఈ మర్మమైయున్న జ్ఞానము "దేవుడు తన్ను ప్రేమించు వారి కొరకు ఏవి **సిద్ధపరచెనో"** అనే దాని గూర్చినదైయుండెను (1 కొరింథీ. 2:9). దేవుడు దానిని తన ఆత్మ వలన **బయలుపరిచాడు**. దేవుని ఆత్మ "దేవుని **మర్మములను**" గూర్చిన సమాచారాన్ని పౌలుకు తెలియజేసెను (1 కొరింథీ. 2:10).

అలంకార రూపకంగా మాట్లాడితే, క్రైస్తవులు దేవుని **వ్యవసాయము**ను దేవుని **గృహమునై** యున్నారు (1 కొరింథీ. 3:9). క్రైస్తవులమైన మనం క్రీస్తునందు విశ్వాసము చేత నడుస్తాము, అంటే మనం "క్రీస్తు దాసులము" (1 కొరింథీ. 7:22). లేఖనాలలో బయల్పరచబడిన "మర్మములు" మనలో అభివృద్ధియగునట్లు దేవుడు చేస్తాడు. మన మనస్సులు, హృదయాలు మరియు ప్రవర్తన నూతనపర్చబడి యేసుక్రీస్తు "స్వభావం" లోనికి మారుట వలన ఇది మన నవీన స్వభావాన్ని అభివృద్ధిపరుస్తుంది (2 కొరింథీ. 3:2-6). ఫలితం: "మీరు దేవుని **ఆలయమై**యున్నారనియు, **దేవుని ఆత్మ** మీలో నివసించుచున్నాడనియు మీరెరుగరా?" 1 కొరింథీ. 3:16. "మీరు క్రీస్తువారు; క్రీస్తు **దేవునివాడు**" (1 కొరింథీ. 3:23). ఇదే దేవుని **జ్ఞానము**ను **శక్తియునై యున్నది.**

*ఈ లోక జ్ఞానము దేవుని దృష్టికి వెఱ్ఱితనమే. -జ్ఞానులను వారి కుయుక్తిలో ఆయన పట్టుకొనును;*

*మరియు -జ్ఞానుల యోచనలు వ్యర్థములని ప్రభువునకు తెలియును అని వ్రాయబడియున్నది.*
*1 కొరింథీ. 3:19, 20.*

కొరింథీ పత్రికల గ్రంథకర్తకు "దేవుని మర్మముల విషయములో" బాధ్యత ఇవ్వబడింది (1 కొరింథీ. 4:1). **"దేవుడు ప్రభువును లే**పెను; మనలను కూడ తన శక్తి వలన లేపును" (1 కొరింథీ. 6:14). యేసు తన యొక్కయు తన తండ్రి యొక్కయు రాజ్యం నిమిత్తం తిరిగి వచ్చునప్పుడు -దేవుని మర్మమైయున్న జ్ఞానాన్ని ఆధారం చేసికొని నమ్మకమైన జీవితాలను జీవించే వర్తమానికులను, బోధకులను మరియు క్రైస్తవులనందరిని దేవుడు **మెచ్చుకుంటాడు** (1 కొరింథీ. 4:5; 1 కొరింథీ. 15:24). "దేవుని రాజ్యము మాటలతో కాదు శక్తితోనే యున్నది" (1 కొరింథీ. 4:20). అనేక మంది కుమారులను మహిమకు తెచ్చుటకు (హెబ్రీ 2:10) దేవుని రాజ్య నిర్వాహకత్వం యేసుకు ఇవ్వబడింది. ఈ భావనలో, మనం దేవుని రాజ్యాన్ని యేసుక్రీస్తు రాజ్యంగా గుర్తించవచ్చు.

విడుదల పొందిన క్రైస్తవులు మాత్రమే మర్మమైయున్న దేవుని జ్ఞానాన్ని ఈ లోకంలో అర్థం చేసుకోగల ప్రజలు (1 కొరింథీ. 1:30; 2:14). విడుదల పొందిన క్రైస్తవులు, మారుమనస్సు పొందిన స్థితిని బట్టి, విశ్వాసము మరియు పరిశుద్ధత ద్వారా నీతిమంతులుగా లెక్కింపబడి పరిపక్వత చెందిన ప్రజలైయున్నారు. రక్షణలో ఎదుగు నిమిత్తము మనం కృపద్వారా రక్షింపబడ్డాము (1 పేతురు. 1:5, 9; 2:2)._మనగురించి దేవుని రహస్య జ్ఞానాన్ని అర్థం చేసుకొనుటకు, ఒక మత పాఠశాల ఇచ్చే డిగ్రీ అవసరం లేదు. మరొక మాటలో చెప్పాలంటే వ్యక్తిగతంగా ప్రతి క్రైస్తవుడు దేవుని జ్ఞానమునందు పరిశుద్ధాత్మ సహవాసంలో ఉండటానికి తప్పక ఆత్మ సంబంధమైన మనస్సు కలిగియుండాలి; లేదంటే, దేవుని యొద్ద నుండి పౌలు పొందిన ఆత్మీయ వర్తమానాన్ని మనం అర్థం చేసుకోలేము (1 కొరింథీ. 2:14-16; 3:1-3). దేవుని రాజ్యమునందున్న జీవితాన్ని గూర్చి తీర్పు తీర్చడానికి అతనికి లేక ఆమెకు క్రీస్తు మనస్సు అవసరం (1 కొరింథీ. 2:16). యేసు చేసినట్లుగా జీవితంలోని పరిస్థితులను గూర్చి తీర్పు తీర్చుటకొరకు ఆయన ఆలోచించినట్లుగా క్రైస్తవులు ఆలోచించాల్సిన అవసరమున్నది (1 కొరింథీ. 5:9, 10).

పరిశుద్ధాత్మ ద్వారా దేవుని యొద్ద నుండి పౌలు పొందిన ఆత్మీయ పదాలను ఉపయోగించి అతడు కొంత మంది సంఘసభ్యులతో మాట్లాడలేక పోయెను. సందేశాన్ని అర్థం చేసుకొనుటకు పరిశుద్ధాత్మ సహాయం అవసరమైనందున కాదు. అయితే వారు పరిశుద్ధాత్మ సహవాసాన్ని అభినందించడానికి వారి ఆలోచనా విధానంలో మరియు జీవించే విధానంలో వారు సరైన ఆత్మీయత గలవారు కాదు గనుక అతడు ఆత్మీయ పదాలను ఉపయోగించలేదు (1 కొరింథీ. 2:14). వారు ఆలోచనా విధానం లో సౌఖ్యముగా ఉండటానికి మారిపోయారు. పౌలు మరియు అపొల్లో వంటి మనుష్యుల చుట్టూ తిరుగుచుండుటను బట్టి, దేవుని సంఘములో విభజనను బట్టి వారు సౌఖ్యంగా ఉన్నారు (1 కొరింథీ. 3:1-3). మనమిలా ఆలోచించవచ్చు; అపొస్తలుడైన పౌలు వంటి వ్యక్తి చుట్టూ తిరగడంలో తప్పేముంది? అయితే మనం "ప్రకృతి సంబంధమైన మనుష్యులు"గా ఉంటామని అతడు తలంచాడు.

వేదికమీద ఉన్న మనిషి మాట్లాడుతున్న దేవుని వాక్యం పట్ల శ్రద్ధ నిలపటం కంటే ఎక్కువ, వేదిక మీద ఉన్న మనిషి చుట్టూ తిరిగే "క్రైస్తవ మత" ప్రజలు చాలా మంది ఉన్నారు. పౌలు పరిశుద్ధాత్మ నుండి పొందిన ఆత్మీయ వర్తమానాన్ని తెలియ జేయటానికి అతడు చాలా జాగ్రత్త కలిగి యున్నాడు, అందును బట్టి విన్నవారు అతని చుట్టూ తిరుగలేదు (1 కొరింథీ. 2:4, 5). మన మహిమ కొరకు నిర్ణయించబడిన దేవుని "మర్మమైయున్న జ్ఞానాన్ని" గూర్చిన సువార్తను విని విశ్వసించిన తర్వాత ఒకవేళ మనం ఒక వ్యక్తి చుట్టూ తిరగడం ప్రారంభిస్తే, పౌలు పరిష్కరించాలని ప్రయత్నిస్తున్న ఆత్మీయ సమస్య లోతును గూర్చిన ఒక స్పష్టమైన ఆలోచనను మనం కలిగియుంటాం. అతని పరిష్కారం మనం వినవలసిన అవసరం ఉంది. ఈ రకమైన పరిస్థితిలో రెండు సమస్యలున్నాయి. అవి రెండు మానసిక రోగాన్ని కలిగిస్తాయి.

ఒక సమస్య వేరొక వ్యక్తి ఆకర్షణకు లొంగిపోయే క్రైస్తవులతో ఉన్నది. బాధ్యతను తప్పించుకో జూచుటలో అక్రమమయిన శీలముతో వారు బాధపడుతున్నారు. అకయనందున్న కొంత మంది సభ్యులు తమ్మును తాము ఈ సమస్యకు అప్పగించు కొన్నారు (2 కొరింథీ. 11:16-21). క్రైస్తవులు స్వతంత్రులు; అయినప్పటికి, మన స్వాతంత్ర్యమునుండి బాధ్యతను తప్పించుకొని స్వేచ్ఛగా ఉండకూడదు (1 పేతురు. 2:16). తీవ్ర సమస్య కలిగియున్న మరియొక వ్యక్తి ఎవరంటే తనచుట్టూ ప్రజలు తిరుగునట్లు అనుమతించే వ్యక్తి, అతడు/ఆమె ఆత్మీయ గురువుగా భావిస్తారు. మానసిక, నరాలరోగం కలిగిన ఈ వ్యక్తి చాలా బాధ్యతను అంగీకరించవచ్చును. అయితే వారు దేవుని నుండి వచ్చు మహిమను కాక మానవులనుండి వచ్చు మహిమను వెదకు తున్నారు. ఇది అవిశ్వాసపు సమస్య అని యేసు చెప్పారు (యోహాను 5:44). మనం మహిమ కొరకైన సహజఅవసరం కలిగియున్నాము; అయినప్పటికి, సంఘ కుటుంబము నుండి మనం పొందే మహిమకు పైగా దేవుని పిల్లలముగా మహిమ పొందుటకు జాగ్రత్తగా వెదకవలసిన అవసరం ఉంది.

మతాచార్యులు, రెవరెండ్‌లు మరియు పరిశుద్ధులుగా కన్పించు మనుష్యులు, లేదా దేవుని సంఘంలో "వేదిక వర్తమానికులు" అనే దృక్పథానికి తావు లేదు. కొరింథీ సంఘంలో ఈ సమస్య అభివృద్ధి కావడానికి ప్రారంభమవుతుంది. గనుక పౌలు ఈ పత్రికలను వ్రాయటానికి అదే ముఖ్య కారణం. క్రైస్తవులందరు జాగ్రత్తగా ఉండాలి! కొరింథీ సమస్య క్రైస్తవ ప్రపంచములో ఒక క్యాన్సరులా పెరిగిపోయింది.

ఈ పాఠంలో మానవాళికి సంబంధించిన విషయాల పట్ల దేవుని పాత్రను మరియు ఆయన జ్ఞానాన్ని స్థాపించు లేఖనాలను 1 కొరింథీ పత్రికలోని మొదటి ఆరు అధ్యాయాలలో గమనించాము. క్రైస్తవ సంభాషణలలో మనం యేసుక్రీస్తును గూర్చి చాలా మాట్లాడతాము. క్రైస్తవ మతానికి సిలువ గుర్తు సరైనదని కొన్ని గుంపులు ఆలోచిస్తాయి. ఈ పాఠంలో పేర్కొనబడిన లేఖనాలు, నిత్యత్వపు దృశ్యంలోని దేవుని స్థానాన్ని మనకు తెలియ పరుస్తున్నాయి. దేవుడు తన కుమారుని ద్వారా ఈ లోకాన్ని సృష్టించక ముందే ఆయన సమస్తమునై యున్నాడని పౌలు ఆయనను గూర్చి ఈ పత్రికలో చెప్పాడు. ఆయన ఇంకనూ అలాగే ఉన్నాడు. దేవుడు సింహాసనాశీనుడై, యేసు ఆయన కుడిపార్శ్వమున ఉన్న నిత్యత్వపు దృశ్యముతో, భౌతిక ప్రపంచపు సమయము ఏకకాలములో సంభవిస్తుంది (అపొ. కార్య. 7:56). కాలము లేనప్పుడు కూడ ఆయన అలాగే ఉన్నాడు (యాకోబు 1:17). దేవుడు సజీవుడు! “మనకు ఒక్కడే దేవుడున్నాడు. ఆయన తండ్రి; ఆయననుండి సమస్తమును కలిగెను; ఆయన నిమిత్తము మనమున్నాము. మరియు మనకు ప్రభువు ఒక్కడే; ఆయన యేసు క్రీస్తు; ఆయన ద్వారా సమస్తమును కలిగెను; మనము ఆయన ద్వారా కలిగినవారము (1 కొరింథీ. 8:6). తన్ను మృతులలోనుండి లేపి తనకు మహిమనిచ్చిన దేవుని యెడల తన ద్వారా విశ్వాసులైన మీ నిమిత్తము ... కాగా మీ విశ్వాసమును నిరీక్షణయు దేవుని యందు ఉంచబడియున్నవి (1 పేతురు. 1:20, 21).

పరలోకమందును భూమి మీదను సర్వాధికారము యేసుక్రీస్తుకు ఇవ్వబడిన ప్పటికిని, దేవుడు పూర్తిగా వదిలిపెట్టలేదు. ఆయన తండ్రి పాత్రను తీసుకున్నాడు తన కుమారునికి రాజ్య సింహాసనము మరియు ప్రధానయాజకత్వము ఇవ్వబడినది. ఈ రీతిగా దైవత్వం నేటి క్రైస్తవుల కొరకైన దేవుని కార్యక్రమానికి సంబంధించినదై యున్నది. దేవుడు యేసు శత్రువులను తన పాదపీఠముగా చేయువరకు ఆయన రాజుగా రక్షకునిగా పని చేస్తాడు (అపొ. కార్య. 5:31). దయచేసి హెబ్రీ. 1:5-14 చదవండి. కాలము ముగింపులో యేసు రాజ్యమును తిరిగి దేవునికి అప్పగిస్తాడు. కాని దేవుడు, యేసుక్రీస్తు యొక్క అధికారము క్రింద తన్నుతాను ఎప్పుడూ ఉంచుకొనలేదని కచ్చితముగా తెలుసుకొనవలెను(1 కొరింథీ. 15:24-28).

దేవుడు, యేసును తన సేవకునిగా అభిషేకించిన తర్వాత కూడా లూకా రచించిన అపొస్తలుల కార్యములలో దేవుడు చాలా చురుకుగా ఉన్నాడు (అపొ. కార్య. 5:31). “యేసుక్రీస్తు ద్వారా దేవుని సువార్తీకరణ” అనే నా మరో పుస్తకంలో 2వ భాగం, మూడవ పాఠాన్ని చూడండి. మా వెబ్సైట్‌ను చూడండి. http://www. kingdom ofchrist.info మనం 1వ కొరింథీ పత్రికను అభ్యసించడం కొనసాగించు చుండగా మనం దేవుని స్థానాన్ని మనస్సున కలిగి యుందాము (1 కొరింథీ. 11:3). తర్వాత పాఠంలో యేసుక్రీస్తునందు మానవాళి కొరకు దేవుని జ్ఞానం శక్తివంతంగా ఎలా పని చేసిందో అధ్యయనం చేద్దాం.

## చర్చ కోసం ప్రశ్నలు

1. కొరింథీ సంఘంలోనున్న సమస్యలను అర్థం చేసుకోవడానికి యేసుక్రీస్తు శిష్యులు ఎందుకని ఆసక్తి కలిగియున్నారు?
2. బైబిలు విద్యార్థులకు క్రైస్తవ వేదాంతాన్ని క్రైస్తవ నైతికతను మరియు క్రైస్తవ సాధకములను బయల్పరచటానికి దేవుడు ఉపయోగించిన పద్ధతి ఏమిటి?
3. కొరింథీ పత్రికల్లోని ఉపోద్ఘాతంలో పౌలు, దేవుణ్ని తండ్రిగా ఎందుకు గుర్తించాడు? 2 కొరింథీ. 6:14-18 ఆలోచించండి.
4. అపొ. కార్య. 18:1-18లో వ్రాయబడిన రీతిగా పౌలు దేవుని చిత్తము వలన కొరింథుకు పంపబడ్డాడు. మానవునికి ఇవ్వబడిన “చిత్తము/ఇష్టము”ను అర్థం చేసుకోవడానికి దయచేసి 1 కొరింథీ. 7:37 చదవండి. దేవుని చిత్తము వలన పంపబడిన పౌలుకు సంబంధించి యేసు చిత్తాన్ని ఆలోచించండి. యోహాను 5:19, 29; 12:44-50; మత్తయి 26:39 చూడండి. పౌలు పరిచర్య హద్దులకు అర్థాన్ని ఇవ్వటానికి “దేవుని చిత్తము” అనే పదజాలం ఎలా ఉపయోగించబడింది?
5. 1 కొరింథీ. 2:14ని వివరించండి. దేవుని వాక్యాన్ని ఆత్మీయ కోణంలో అర్థం చేసుకొనగలుగు టకు మనకు పరిశుద్ధాత్మతోగల క్రైస్తవుల సహవాసం ఎలా సంబంధించినదై యుంటుంది?
6. దేవుడు ఈ లోకంలో నీచులైన వారిని, తృణీకరింపబడిన వారిని ఉన్న విషయాలను కొట్టివేయటానికి లేని వాటిని ఎన్నుకున్నాడు. అందును బట్టి ఎవరును ఆయన ఎదుట అతిశయపడరు. 1 కొరింథీ. 1:28, 29. ఇది నేడు ఎలా జరుగుతుందో, మీ ఊహను ఉపయోగించండి.
7. ఈ పాఠంలో దేవుని గుణలక్షణాలైన సమస్త అధికారాలను, ఆయన కలిగియున్న స్థానాలను మరియు పాత్రలను ఒక జాబితాలో దయచేసి పేర్కొనండి. కొరింథీ పత్రికలలోని ముందు అభ్యాసాల కోసం మీ జాబితాను ఉంచండి.
8. నేడు వ్యక్తిగతంగా క్రైస్తవులు దేవుని పాత్రను దైవత్వంలోని ఒక వ్యక్తిగా ఎలా చూడాలి?
9. 1వ కొరింథీ పత్రికలోని మొదటి ఆరు అధ్యాయాలలో పౌలు పరిష్కరించాలని పనిచేస్తున్న సమస్యను వివరించండి.
10. పౌలు తన చుట్టూ గాని అపొల్లో చుట్టూ గాని కొరింథీ సంఘ సభ్యులు తిరుగు తున్నారని తెలుసుకున్నప్పుడు ఎందుకని అవాక్కయ్యాడు?